# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 06 జులై, 2025 | పేజీలు : 08


## రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా బిజెపిని అడ్డుకుంటాం



మెయిన్‌లో




# పేదలకు వరం సిఎం సహాయ నిధి

### ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సిఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపజిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లోని మొత్తం 191 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.61,10,500/ విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్ సాంబమూర్తి, సుంకరి రామచంద్రయ్య, ఫోటో సంతోష్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, తోట రంజిత్ మహేందర్, అధికారులు, మండల కాంగ్రెస్ నా యకులు పాల్గొన్నారు.



# వివిధ చోరీ కేసులలో ఆరుగురు అరెస్టు



### రూ. 19.20 లక్షల సొత్తు స్వాధీనం, వరంగల్ ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పలు చోరీ కేసుల్లో నింధితులైన ఆరుగురుని అరెస్టు చేసి, రూ. 19.20లక్షల విలువ గల సొత్తును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వరంగల్ జిల్లాలోని

తరువాయి 2లో



# ఆదివాసీ బిడ్డపై అబద్ధపు ప్రచారాలు

### జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నరేందర్



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు నియోజక వర్గములో ఎన్నడూ లేని విదంగా దళిత గిరిజన వాడల్లో అభివృద్ధి పనులు చేస్తున్న ఆదివాసి బిడ్డ మంత్రి సీతక్క పై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ములుగు జిల్లాలో చేసి చూపిస్తున్న సీతక్క ప్రజలలో లభిస్తున్న ఆదరణను తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలు ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఏటూరునాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడంతో పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసిందని మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం వంటి అభివృద్ధి పనులు చేసింది సీతక్క కాదా అని ప్రశ్నించాడు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్నడు లేని అభివృద్ధిని మంత్రి సీతక్క ఒక సంవత్సర కాలంలోనే చేశారని తెలిపాడు. కొందరు దొరలు వారి రాజకీయ లబ్దికొనసమే అమాయకపు ప్రజలని రెచ్చగొట్టి సీతక్క పై నిందలు మోపుతున్నారని అన్నాడు. సద్విమర్శలు చేస్తే పర్వాలేదని కానీ ఓర్వలేక నీచపు రాజకీయాల కోసం విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. సీతక్క పై చేస్తున్న అసత్యపు ఆరోపణలు చూస్తుంటే జిల్లా అభివృద్ధిని ఆపడానికి దొరలు కంకణం కట్టుకున్నట్లు అనిపిస్తుందని అన్నాడు. సీతక్క పై పగట్టుకుని ఆరోపణలు చేస్తున్న సమ్మక్క తల్లి వారసురాలిని అని చెప్పుకునే బిఆర్ఎస్ మహిళా నాయకురాలి పరిపాలనలో ములుగు జిల్లాలో ఎంత మందికి ఇల్లులు ఇచ్చారో చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో మంజూరు అవుతున్న ఇల్లులు ఆపాలని రొడ్డెక్కి మరి నిరాధారమైన నిందలు వేస్తూ నిరుపేద దళిత ఆదివాసి ప్రజల జీవితాలతో బిఆర్ఎస్ నాయకులు చెలగాటం ఆడుతున్నారని నరేందర్ మండిపడ్డారు. కేవలం స్థానిక ఎన్నికల కోసం మల్లి పదవి పీఠం ఎక్కాలానే ఆశతో సీతక్కపై జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు అశోక్ పై అక్కసుతో చేస్తున్న అసత్యపు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని వారే బిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని నరేందర్ హెచ్చరించాడు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని ఏంపేడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి దాసు,మాజీ వైస్ ఎంపిపి సట్ల కోంరయ్యతల్లి అమ్మతమ్మ ఇటీవల మృతిచెందగా శనివారం జరిగిన దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి హాజరై మృతుల చిత్ర పటాలకు నివాళులులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రాఘవాపూర్ గ్రామానికి చెందిన అక్షిత్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగ ఆయాన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఆయాన వెంట బిఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్,మాజీ సర్పంచ్ తోడేటి రవి,నేరేళ్ల చేరాలు ,గట్టు రవి,పాల శంకర్,నేరేళ్ల శ్రీనివాస్, ఆది రఘు,నిమ్మల స్వామి,పైడిపెల్లి సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాలలో మాక్ పోలింగ్




**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం శిబ్‌పాల్ తెలిపారు. కెప్టెన్‌గా రుత్విక, వైస్ కెప్టెన్‌గా రహమాన్, సెక్రటరీగా ముఖేష్ ఎన్నికయ్యారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాక్‌పోలింగ్‌తో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రమేష్, రవీనారాజ్, సుధాకర్, సోమన్న, ప్రవీణ్, హరిబాబు, ప్రసాద్, దుర్గ, ప్రసాద్, రమేష్, మోతీలాల్, సుధాకర్, సరిత, సుజాత, రజిత, సరస్వతి, శైలజ, అశ్విత, రవళి, సంధ్యారాణి, రిజ్వాన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జిఎస్ఆర్



**ప్రజాపక్షం/చిట్యాల:**తెలంగాణ రాష్ట్ర ప్రజల వైద్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే చిట్యాల ప్రాంత క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మూడు మండలాలకు సంబంధించిన 66 మంది లబ్ధిదారులకు 20 లక్షల విలువగల సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే జీఎస్ఆర్ అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల వైద్యం పట్ల అనుక్షణం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆరోగ్యశ్రీలో కూడా ఆసుపత్రులలోఎప్పటికప్పుడు బిల్లు చెల్లిస్తూ, వైద్యం చేయించుకున్న ప్రతి పేదవారికి సీఎంఆర్ చెక్కులు వెంటనే మంజూరు చేస్తూ పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా మారిందని జెఎస్ఆర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఏఎంసీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తహశీల్దార్ షేక్ ఇమామ్ బాబా, ఎంపీడీవో జయశ్రీ,మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిడీ రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 ప్రకారం ఇచ్చిన జీవించే హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరాంపుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్వపల్లి వెంకన్న అన్నారు. ఈ నెల 9న దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్లను పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ ఏరియాలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మే నెల నుంచి అమలు లోకి వచ్చిన నూతన లేబర్ కోడ్‌లను దేశ కార్మిక వర్గానికి ఉరితాడులా మారిందన్నారు. దేశంలో 55కోట్ల మంది కార్మికులు తన కనీస హక్కులను కాపాడుకోవడం కోసం వీధుల్లోకొచ్చి నినదించాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి 8నుంచి పది వరకు పని గంటలు పెంచడానికి సిద్దం చేశారని ఆరోపించారు. కనీస వేతనాల జీవోలను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు, వెంకన్న, బాలకృష్ణ, రాములు, మహేశ్, బాలు, బాలాజీ, వెంకన్న, సురేందర్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు నిలిపివేయాలని రాష్ట్ర మంత్రికి రైతుల వినతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** చిన్న కాళేశ్వరం పనులను నిలిపి వేయాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శనివారం మహాదేవపూర్ రైతులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మంథని రైతులకు సాగునీరు అందించడానికి మహోజ్వలమైన ఘట్టంలో భాగంగా చిన్న కాళేశ్వరం పనులను నిర్వహిస్తున్న క్రమంలో మహాదేవపూర్ రైతులకు కావలసిన భూగర్భ జలాలు తక్కువ లోతులో లభింస్తుండడంతో ఇక్కడి రైతులకు కాలువ ద్వారా అందించే నీటి అవసరం ఉండదని,భూగర్భ జలాలు తక్కువ లోతులో ఉండడంతో డ్రిప్ పద్దతి ద్వారా ఎరువుతో కలిపి నీరందించడం ద్వారా వాణిజ్య వ్యవసాయం కొనసాగుతుందని అన్నారు.ఇక్కడి నల్ల రేగడి నేలలో గతంలో పొగాకు పండించారని పస్తుతం ఇక్కడి రైతులు మిర్చి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని దీంతో దాదాపు 90 వాతం ప్రజలకు 9 నెలల పాటు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఇదే కాక పక్క రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో కూలీలు వచ్చి ఉపాధి పొందుతున్నారని అన్నారు. కాలువతో రైతు వ్యవసాయ కమతాలు చిన్నాభిన్నమై ఆధునిక,వాణిజ్య వ్యవసాయానికి అనుకూలంగా ఉండవని అన్నారు.

వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఈ ప్రాంతాన్ని కాలువ తవ్వకం ద్వారా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున కాలువ పనులను నిలిపివేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.రైతులు పోత వెంకటస్వామి,శ్రీపతి బాపు,రైతులు ఉన్నారు.

## వివిధ చోరీ కేసులో ఆరుగురు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

నర్సంపేట, నల్లబెల్లి, పర్వతగిరి మండలాలలో 8 దొంగతనాలకు సంబంధించిన కేసులో మొత్తం 7గురిపై కేసు నమోదుచేయగా శనివారం ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 19.20లక్షల సొత్తును రికవరీ చేయడం జరిగిందన్నారు. ఒకరు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుండి రికవరీ చేసిన వాటిలో ఒక ఆటో, ఒక యమహ ద్విచక్రవాహనం, టివిఎస్ స్కూటీ, లెనోవా ల్యాప్‌టాప్, ఒక మోబైల్ ఫోన్, 13 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ. 2వేల నగదును రికవరీ చేయడం జరిగిందన్నారు. అరెస్టు చేసిన వారిలో పుల్లూరి రాజేష్, వర్రెంకి అక్షయ్‌కుమార్, జెట్టి అక్షయ్, నీరుపెల్లి సాయిరాం, మాంకల ఉదయ్, ఎండి సుభానిలు ఉండగా అలువాల విపిన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో నర్సంపేట ఏసిపి రవీందర్‌రెడ్డి, సీఐలు రఘుపతిరెడ్డి, సాయిచరణ్, ఎస్సైలు గూడ అరుణ్, రవికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రతి పౌరునికి ఓటు హక్కు కలిగి ఉండేలా బీఎల్‌వోలు ఆ దిశలో చైతన్యం చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోహిత్‌సింగ్ హాజరై మాట్లాడుతూ ప్రతి భారతీయునికి ఓటు హక్కు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించిందన్నారు. కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునే బీఎల్‌వోలు గ్రామాలలో అవగాహన కల్పించాల్సిన అవసరం వారిపై ఉందన్నారు. ఈ సమావేశంలో తహశిల్దార్ నాగేశ్వర చారి, నాయబ్ తహశిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

## 9న జరుగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జులై 9న జాతీయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ భాగస్వామ్యం అవుతామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ అన్నారు. శనివారం ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటి సమావేశం జిల్లా అద్యక్షులు తూటి దేవదానం అధ్యక్షతన జరుగగా ఆయన హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం, ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లలిత, ఉప్పలయ్య, నాయకులు యాదగిరి, బాబు, శ్రవణ్, హతియా, సుల్తాన, లక్ష్మి, రమేష్, మనోహర్, సంధ్య, శిరీష, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ నుండి మండలంలోని గానుగుపహాడ్ గ్రామం మీదుగా నర్మెట, హుస్నాబాద్ వైపు వెళ్లే వాహనదారులు గానుగుపహాడ్ బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున వాహనదారులు రోడ్డును గమనించి ప్రయాణం చేయాలన్నారు.

# బిసి కులాలు ఐక్యమత్యం కావాలి

## బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి



ప్రజాపక్షం/ నల్లబెల్లి : గ్రామాల్లో విడిగా ఉన్న బిసి కులాలన్నీ ఒకే వేదికపై వచ్చి గ్రామ బిసి ఐక్య కమిటీ నిర్మాణం చేసుకోవడం తెలంగాణలోనే తొలి ప్రయోగమనీ బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 9 ప్రధాన బిసి కులాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటీసీ వైనాల వీరస్వామి,బోగభద్రయ్యలతో కలిసి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ దేశంలోని బిసి కులాలు తమ శారీరక శ్రమ ద్వారా చేస్తున్న ఉత్పత్తిపై హక్కు లేకుండా నాలగవశ్రేణి పౌరులుగా ఓటర్లుగా మాత్రమే మిగిలి ఉన్నారని అన్నారు . అగ్రవర్ణ ఆధిపత్య కులాలు మాత్రం రాజ్యాధికారం అనుభవిస్తూ రాష్ట్రంలో దేశంలోని పాలకులందరూ పన్నుల భారాలు మోపుతూ,దేశ సంపదను బహుజనులకు దక్కకుండా చేస్తున్నారన్నారు. ఎస్సీఎస్టీ బీసీలకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు దక్కకుండా కుట్ర చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లను మోడీ ప్రభుత్వం ఆమోదించకుండా కాలయాపన చేస్తుండగా, ఇదీ సాకుగా చూపిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపకుండా గ్రామ పాలనను కుంటు పడేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు సీలింగ్ ప్రకారం 50 ఉండాల్సిన విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల పరిధి దాటి అగ్రవర్ణాలలోని పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఆగమేఘాల మీద తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం, బిసిలకు ఎందుకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సకల రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి గత పదకొండు సంవత్సరాలుగా కృషి చేయలేదన్నారు.2019 లో తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు గుట్టుచప్పుడు కా కుండా తెలంగాణ ప్రభుత్వం కూడా అమలు చేసిందంటే అగ్రవర్ణపు పాలకులంతా ఒక్కటే అనీ తేలిపోయిందన్నారు. వైనాల వీరాస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సామాల దేవేందర్ కన్వీనర్ గా కో కన్వీనర్ లుగా పాండవుల రాంబాబు,మేడిపల్లి రాజు,సద్దాం హుస్సేన్ కోల లింగయ్య, సముద్రాల లింగయ్య,ఓదెల రవి, వైనాల మధు,మారేడుగొండ సదాచారి, ఉడుత రాజులు ను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు నానెబోయిన రాజారాం, వైనాల వీరాస్వామి, బోగ భద్రయ్యలను ఎన్నుకొన్నారు. సామాల లక్ష్మి నారాయణ, బొద్దుల నర్సయ్య,కొండ్లె అశోక్,బొద్దుల దశరథం,ఉడుత వీరన్న, మాటూరి హారీష్,భాష బోయిన సమ్మయ్య, భూస కుమారస్వామి,బత్తిని మల్లయ్య పాల్గొన్నారు .

## కమలాపూర్ ఎంపిడిఒకు వినతి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని కానపర్తి గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆసుపత్రి లోపలికి రావాలంటే గ్రామ ప్రజలకు డ్రైనేజీ కాలువ నీరు, వర్షం నీరు కలిసి కుంటగా మారి వైద్య సేవలు పొందడానికి వచ్చిన రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని, వీలైతే తొందరలో సమస్యను పరిష్కరించాలని పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ నాగరాజు, పల్లె దవఖానా డాక్టర్ అరుణ్ కుమార్, ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు, కమలాపూర్ మండలం ఎంపిడివో బాబు కి వినతి పత్రం అందజేశారు. అతి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపిడివో హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎలుగుబంట్లు పట్టివేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని గత కొన్ని రోజులుగా ఎలుగుబంటి సంచరించడంతో ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతుండగా ఫారెస్ట్ అధికారులకు తెలియజేయడంతో ఎలుగుబంటి దొరకలేదు. దీంతో మండలంలోని హనుమంతు తండా, తీగారం గ్రామం మధ్య ఒక రైతు పొలం పొదలో ఎలుగుబంట్లు చిక్కుకు పోవడంతో అవి ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితిలో అక్కడే ఉండిపోయాయి. దీంతో వారు సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. రిస్క్ టీంతో అక్కడకు చేరుకుని చుట్టూ వలలు పట్టి ఒక ఎలుగుబంటి తల్లి, రెండు పిల్లలు మొత్తం మూడింటిని పట్టుకోవడం జరిగింది. దీంతో రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఎలుగుబంట్లను హైదరాబాద్‌లోని జూ పార్క్‌కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో మురళీధర్, డీఆర్‌వో నర్సింగ్ సెక్షన్ ఆఫీసర్ జరిగ బేగం, బీట్ ఆఫీసర్ రవి, వాచర్ అంజి, మోహన్, సంతోష్, రిస్క్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల

**ప్రజాపక్షం/ వరంగల్ :** పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారుఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సర్కిల్లో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, తీవ్ర ఇ బ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చే శారు. ఇంకో




పక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింపు ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు జిల్లా మహేష్, నాయకులు రాజేందర్, నితిన్, సుకుమార్, అన్వేష్, అభినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దుచేసి, కార్మికుల సంక్షేమానికై ప్రభుత్వాలు కృషి చేయాలని పాటుపడాలని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఎంసిపిఐ జిల్లా కార్యాలయంలో పానుగంటి నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో అమరవీరుల రక్త తర్పణతో మేడే స్ఫూర్తిగా కార్మికులు 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో బిజెపి నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, దీంతో కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను బానిసలనుగా మార్చే ఆ లేబర్ కోడ్ నల్ల చట్టాలు అమలు చేస్తూ



కార్మిక, కర్షక, ప్రజా హక్కుల అణచివేత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాల అమలును తీవ్రతరం చేయాలని చూస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ రాజేష్ నాయక్, నాయకులు భాషిపాక రమేష్ ,రోహిత్, ఆదినారాయణ, రాజమౌళి, ప్రభాకర్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని అప్పలరావుపేట, మడిపల్లి, గొట్లకొండ, గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు న్యాయవాది లావుడియా తిరుమల్ చౌహాన్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, టెలికం అడ్వైజరి కమిటీ మాజీ సభ్యులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయి కృష్ణ, కునుసోత్ నైజాం, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడ జనార్ధన్ మాజీ ఎంపీటీసీ సరోజన శంకర్, మాజీ సర్పంచి పార్వతీశంకర్ శివలాల్ అప్పలరావుపేట గ్రామం మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోదాములు కలెక్టర్ పరిశీలన




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్ పాల్గొన్నారు.

## అవయవదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### డాక్టర్ అశోక్ పరికిపండ్ల



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అవయవాదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సంస్థ రాష్ట్ర సహాధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. నర్సంపేట ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు మండా వీరస్వామి గౌడ్ ఆదర్శనీయమని, వారు చనిపోయిన తర్వాత వారి నేత్రాలను, పార్థివ దేహాన్ని స్థానిక మెడికల్ కళాశాలకు అప్పజెప్పడం కోసం ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ అర్షనపల్లి మోహన్ రావు, బెజ్జంకి ప్రభాకర్‌ల సమక్షంలో తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతలు సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ అశోక్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త డాక్టర్ గుమ్మడవల్లి శ్రీనివాస్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సహజ, చిన్నస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు వ్యవసాయంతో పాటు మొక్కలు పెంచాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రతి రైతు తన వ్యవసాయంతో పాటు తన వ్యవసాయ క్షేత్రం లోని గట్లపై ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలని వరంగల్ జిల్లా నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, డిసిసిబి మేనేజర్ వినీత, లు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకొని వారు మన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అందించిన మొక్కలను నాటారు. వారు ఇరువురు మాట్లాడుతూ రైతుల తప్పనిసరిగా వారి వ్యవసాయ క్షేత్రంలో వారి ఇంటి ఆవరణలో పలు రకాల చెట్లను పెంచి పర్యావరణానికి మేలు చేయాలని పిలుపునిచ్చారు. డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ నితిన్, రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, వైస్ చైర్మన్, సూరి పెల్లి పిఎసిఎస్ చైర్మన్ రెడ్డి, చెన్నారావుపేట మండలం అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురాహరీ రవి, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్ రెడ్డి, అమీనాబాద్ సూరిపల్లి, రెడ్లవాడ ,నెక్కొండ, పిఎసిఎస్ సీఈవోలు మొడెం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ సుబ్బారావుకు నివాళి

**ప్రజాపక్షం/సంగెం:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ప్రథమ వర్ధంతికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సారంగపాణి, సంగెం సొసైటీ అధ్యక్షుడు వే ల్పుల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లయ్య, సాగర్‌రెడ్డి, మన్సూర్ అలీ, రాజుతోపాటు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, పారిశుద్ధ్య, పచ్చదనం విస్తృతంగా చేపట్టాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పచ్చదనం విస్తృతంగా చేపట్టాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హైధరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని స్వచ్ఛదనంపచ్చదనంపై చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా నుండి డీపీవో స్వరూప, డీఆర్డీవో వసంత, జిల్లా పరిషత్ సీఈవో మాధురీ షాలతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని కావున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డీఆర్డీవో చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'కుడా' వైస్ చైర్మన్‌గా చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండలోని కుడా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్‌గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కుడా అధికారులు సిబ్బంది వైస్‌చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి, ఊకల్, రాగన్నగూడెం గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో భాగంగా శనివారం కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడిన నోడల్ ఏజెన్సీ ప్రతినిధులు యాకలక్ష్మి, ఉమా పర్యటించారు. ఈ సందర్భంగా వారు గ్రామాలలోని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయితి కార్యాలయాలు, వ్యక్తిగత నివాస గృహాలను పరిశీలించారు. నివేధికను వారు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషన్, మండల పంచాయితి అధికారి ప్రకాశ్, పంచాయితి స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, కార్యదర్శులు మహేందర్, రాజేందర్, శ్రీనివాస్, అంబేద్కర్, రాజు, సుమలత, తిరుపతి, పూర్ణచందర్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలలో కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మొహరం వేడుకలలో శనివారం టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్ల సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి పాల్గొని రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారు మాట్లాడుతూ ముస్లీం సోదరులకు మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులతో కలిసి మొహరం వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కా ర్యదర్శి మహేందర్, ఎల్లారెడ్డి, జలీల్, గంషావలి, యాకయ్య, వెంకన్న, కాసీం, తదితరులు పాల్గొన్నారు.

## 100 పోలింగ్ జరగాలంటే ప్రతి గ్రామంలో బిఎల్‌ఒలదే కీలకపాత్ర




**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామాలలో ఏ ఎన్నికలు జరిగినా ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని 100 ఓటింగ్ జరగాలంటే ప్రతి గ్రామంలో డిఎల్‌ఓలది కీలకపాత్ర అని తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండలం లోని 54 మంది బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సహజంగా ఒక కుటుంబంలో నలుగురు ఐదుగురు సభ్యులు ఉన్న ఎడల వారి ఓట్లు ఒక్కొక్కరిది ఒక్కొక్క వార్డులో ఉంటుందని, అలాంటి సమయంలో వారు కొందరు ఓట్లు వేస్తారు. కొందరు వేయరు వారందరినీ ఒకే వార్డుకు ఒకే చోటుచేసిన బాధ్యతని అలా చేర్చిన యెడల ఓటింగ్ శాతం పెరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాలతో అలా పూర్తి చేయాల్సిన అవసరం బూత్ లెవెల్ అధికారులపై ఉందని ఆయన అన్నారు. 18 సంవత్సరాల నేను ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించాలని ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి అవకతవకలు పొరపాట్లు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. 39 గ్రామ పంచాయతీల లోని 54 మంది బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణను శిక్షణ ట్రైనర్లు ఎల్ సుధాకర్ రావు, బి సతీష్ కుమార్, కే రాజేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పాలకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, లాక సూరయ్య, మహమ్మద్ ఖాసిం, ఒగ్గుల సుధాకర్, కర్ణకంటి రాకేష్, జ్యోత్స్న, నవీన తదితరులు పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన మారం జగదీశ్వర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టీఎన్ జిఓస్ కేంద్ర సంఘ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజక వర్గంలో ఉద్యోగ కుటుంబాలు ఎక్కువ అని వారందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఉద్యోగుల కుటుంబ సభ్యునిగానే ఉంటున్నానని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని,వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల కుటుంబ సభ్యునిగా ఉంటూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికేల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,కేంద్ర సంఘ నేత రాము నాయక్,రాగి శ్రీనివాస్, లక్ష్మి ప్రసాద్, నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట అధ్యక్షులు దాస్య నాయక్,జిల్లా నేతలు కత్తి రమేష్, ఆకుల రాజమౌళి,సురేష్,రామ్ ప్రసాద్,శ్రీనివాస్, పృథ్వీ,రాజేష్ ఖన్నా,ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య పాల్గొన్నారు.

## న్యాయవాది కలకోటి మహేందర్‌కు పరామర్శ

### ఆర్ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే



**ప్రజాపక్షం/కమలాపూర్:** న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ అన్న కలకోటి రాజేందర్ శనివారం అనారోగ్యంతో అకాల మరణం చెందగా ప్రజా సంఘాల నాయకులు కలకోటి మహేందర్ తో పాటు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రజక రిజర్వేషన్ పోరాట సమితి ( ఆర్ఆర్పిఎస్) రాష్ట్ర చాపర్తి కుమార్ గాడ్గే ఆధ్వర్యంలో మృతదేహం పై నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మంచికి మారుపేరుగా నిలిచిన కలకోటి రాజేందర్ మరణించడం చాలా బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రజా సంఘాల నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కళాకారులు వెన్నెల శ్రీనాథ్, గొల్కొండ బుచ్చన్న, దిక్కార కవి, సత్య కలకోటి, నాయకులు నేరెళ్ళ బస్వరెడ్డి, గడ్డం స్వామి, సందెల రవీందర్, చుంచు విజయేందర్, మోరే ఐలయ్య, మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్, గిన్నారపు మైబు, గిన్నారపు ప్రసంగి, మాదాసి సుధాకర్, కొలిపాక సురేష్, మాదాసి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిపో అభివృద్ధికి డ్రైవర్లు సహకరించాలి

### తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రస్తుత వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ తొర్రూరు ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న ప్రతీ డ్రైవర్ డిపో అభివృద్ధికి కృషి చేయాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. శనివారం డిపోలో అత్యధిక కేఎంపీఎల్ తెచ్చిన డ్రైవర్లకు ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ డ్రైవర్ డిపో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డ్రైవర్ డి.రాంచంద్ అత్యధిక కేఎంపీఎల్ తెచ్చి మొదటిస్థానం, డ్రైవర్ వి.నర్సయ్య రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ రజితారెడ్డి, ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎంసి గోపాల్ రెడ్డి, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలోని కూనూరు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు నైతిక, స్నేహ, మనస్విని ఎంపికయ్యారు. అదేవిధంగా హిమ్మత్ నగర్ పాఠశాలకు చెందిన విద్యార్థి అర్చన, మోడల్ స్కూల్‌కు చెందిన అభిజ్ఞ ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత పాఠశాలలో 10వ తరతిలో అధిక మార్కులు సాధించిన ఫాతిమా ఎంపికైంది.దీంతో ఎంపికైన విద్యార్థులను పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## లక్ష్మి నరసింహాస్వామి గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని వేల్పుగొండ లక్ష్మి నరసింహస్వామి గుట్ట చుట్టూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 8 గంటల నుండి సీతారామచంద్ర స్వామి ఆలయం నుండి ప్రారంభమై వడ్డేగూడెం, పాతూరు గ్రామాలను ఆనుకుని ఉన్న గుట్ట దాని చుట్టూ పురాతన ఆలయాలను దర్శించకుంటూ భక్తులు గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపడుతారు. మధ్యలో బైరాగి హనుమాన్‌కు పూజ నిర్వహిస్తారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకి ఆహ్వానం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపురం గ్రామ శివారులో గల కస్తూర్బా పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్‌ను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ హేమలత తెలిపారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు 7వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని, నెలసరి వేతనం రూ.9750 చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. రఘునాథపల్లి మండలానికి చెందిన అర్హత గల మహిళ అభ్యర్థులు జులై 7వ తేదీ సా: 4 గంటలలోపు పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని ఆమె అన్నారు. మరిన్ని వివరాల కోసం కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జి హేమలత 96669 30586 నంబర్‌ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## పెంపుడు కుక్కలకు యాంటీ రిబస్ టీకాలు వేయబడును

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గ్రామాలలో పెంపుడు కుక్కలు, కుక్క పిల్లలకు ఉచితంగా యాంటీ రిబస్ టీకాలు వేయడం జరుగుతుందని చిట్యాల ప్రాంత పశు వైద్యశాల అధికారి డాక్టర్ జి.వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో పశువైద్యాధికారి డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ, 6న ఆదివారం రోజు ఉ? 9 గంటల సమయం నుండి చిట్యాల ప్రాంతీయ పశు వైద్యశాలలో మండలంలోని గ్రామాలలో పెంపుడు కుక్కలు, కుక్క పిల్లల పెంపకం దారులు ఎవరైనా ఉన్నట్లయితే తప్పనిసరిగా తీసుకురావాలని కోరుతూ, జూలోసిస్ డే సందర్భంగా ఉచితంగా పెంపుడు కుక్కలకు యాంటీరిబస్‌టీకాలుఇవ్వబడుతుందని పశువైద్యాధికారి తెలిపారు.



## అంతర్జాతీయ సహకార దినోత్సవంలో ఆవుల రాజిరెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని ప్రాథమికక సహకార సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు. రైతులు, ఉపాది కార్మిలు తదితరుల సంక్షేమానికి సహకార వ్యవస్థ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ స్రవంతినవీన్‌గుప్తా, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

## క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవితం..

### సిఐ వెంకటరాజాగౌడ్

**ప్రజాపక్షం/రామాయంపేట:** క్రీడలతోనే ఆరోగ్యవంతమైన జీవితం ఉంటుందని రామాయంపేట సిఐ వెంకటారాజాగౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట పట్టణంలో యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ క్రికెట్ పోటీలను సిఐ ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే దేశ భవిష్కత్ అని వారిని డ్రగ్స్ బారి నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 5 మ్యాచ్‌ల సిరిస్‌లో బాగంగా మొదటి రోజు రామాయంపేట జట్టు కామారెడ్డి జిల్లా బస్వాపూర్‌పై 6 పరుగుల తేడాతో విజయం సాదించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఫయాంకు సిఐ అందజేశారు. ఈకార్యక్రమంలో రామాయంపేట ప్రెస్‌క్లబ్ జేఏసి అద్యక్షులు బసన్నపల్లి మల్లేశం యాదవ్, ఉమా మహేశ్వర్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### మౌలిక వస్తువులపై ఆరా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం...

### 12 ఏళ్లల్లో బిఆర్ఎస్ ఏమి చేసిందో చెప్పాలి..

### టీపీసీసీ నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు




**ప్రజాపక్షం/రామాయంపేట,:** ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీతోనే రామాయంపేట ప్రాంతం అభివృద్ధి చెందిందని, మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని టీపీసీసీ నాయకులు చౌదరి సుప్రబాత్ రావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేసిన ఆరోపనలను ఆయన ఖండించారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన పనులే ఇప్పటికి రామాయంపేటలో ఉన్నాయని, 12 ఏళ్లలో బిఆర్ఎస్ చేసింది ఏంటో చూపించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాలతో పాటు అనేక అభివృద్ధి పథకాలు మైనంపల్లి హన్మంతరావు చేసినవే అన్నారు. రామాయంపేట సొంత మండలం కుంటుపడేలా చేసిన చరిత్ర నీకే దక్కిందని పద్మాదేవేందర్‌రెడ్డిపై మండిపడ్డారు. రామాయంపేట నియోజకవర్గం డీలిమిటేషన్‌లో పోవడానికి ప్రదాన కారణం పద్మాదేవేందర్‌రెడ్డే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన రెవెన్యూ డివిజన్ కోసం పోరాడితే ఎన్నికల సమయంలో హడావుడిగా డివిజన్ ప్రకటించి విస్మరించారని అన్నారు. రాబోయె రోజుల్లో జరిగే డీలిమిటేషన్‌లో తిరిగి రామాయంపేటను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామాయంపేటలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 210 కోట్లు నిదులు మంజూరు చేసిన ఘనత రోహిత్‌రావుకే దక్కిందన్నారు. తమ నాయకులను ఎవరు అసభ్యపదజాలంతో దూషించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ కార్యకర్తలు కూడా హద్దుమిరితే సహించబోమన్నారు. ఇప్పటికైన బిఆర్ఎస్ నాయకులు హద్దులు మీరకుండా ఉండాలని హితవు పలికారు. ఈసమావేశంలో మాజీ ఎంపిపి రమేష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేమె యాదగిరి, చిలుక గంగాదర్, అనిల్‌తో పాటు నాయకులు పోచమ్మల అశ్విని శ్రీనివాస్, సుంకోజు దామోదర్, కంబంపాటి విప్లవ్‌కుమార్, బైరంకుమార్, పిట్ల ప్రకాష్, చిలుక స్వామి, చింతల స్వామి, అల్లాడి వెంకటేశం, ఎర్రగొల్ల రాములు, ఎర్రగొల్ల రమేష్, గోపాల్, తొంటవాలి యాదగిరి, గౌస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఓయూ డాక్టరేట్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సిహెచ్. స్రవంతి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ను పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలో హిందీ విభాగంలో ప్రొఫసర్ డా।। ధరంపాల్ ఫీహల్ పర్యవేక్షణలో అంతిమ్ దశక్ కే దళిత్ కథ సాహిత్య్ మే వైచారిక్ సంఘర్ష్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను ఓయూ నుంచి డాక్టరేట్ పొందారు. డా।। సిహెచ్ స్రవంతి ప్రస్తుతం మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. తన పరిశోధనకు సహకరించిన డా।। ధరంపాల్ పీహల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం హెచ్ఓడి డా.మాయాదేవి, ప్రొఫసర్ సంగీత వ్యాస్, ఓయూ అధ్యాపకులకు డా।। స్రవంతి కృతజ్ఞతలు తెలిపారు.

# నాచగిరి క్షేత్ర అభివృద్ధికి... కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం

### సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తాం

### డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** నిర్లక్ష్యానికి గురైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయ పాలక మండలి సన్మాన, అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట నాచగిరి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు పలు మార్లు ప్రకటించగా, అది కార్యరూపం దాల్చలేదని స్పష్టం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి యాదాద్రి తరహాలో నాచగిరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త నేతృత్వంలోని పాలక మండలి సభ్యులు భక్తుల సౌకర్యాలు కల్పనలో నిమగ్నం కావాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక వర్గ సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ,, గాలి కిష్టయ్య, సురేందర్ రెడ్డి, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, పద్మ, ఎక్స్‌అఫీషియా సభ్యులు జగన్నాథాచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ జడ్పిటిసిలు ప్రభుదాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నేతలు వేమారెడ్డి, విద్యాకుమార్, మాధవరావు, శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, నవీన్ గుప్త, వెంకటయ్య గుప్త, నంగునూరి సత్యానారాయణ గుప్త, సిద్ది బిక్షపతి గుప్త, రంగయ్య గుప్త, విశ్వనాంథ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ బస్తీలో కుక్కల బెడద నివారించాలి...



**ప్రజాపక్షం/రామాయంపేట, :** దుర్గమ్మ బస్తీలో కుక్కల బెడద నివారించాలని కోరుతూ రామాయంపేట 9వ వార్డు దుర్గమ్మ బస్తీ వాసులు వేడుకుంటున్నారు. శనివారం కుక్కల బెడదపై పిర్యాదు చేయడానికి వచ్చిన కాలనీవాసులకు అధికారులు లేక ఖాళీ కుర్చికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బసన్నపల్లి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా కుక్కలు, కోతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బస్తీలో లక్ష్మీ అనే మహిళపై రెండు రోజుల్లో రెండు సార్లు కుక్కలు దాడిచేసి గాయపరిచాయని అన్నారు. వీదుల్లో విచ్చలవిడిగా తిరుగుతుండడంతో చిన్న పిల్లలు సైతం అనేక సార్లు గాయాలకు గురయినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెల్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దుర్గమ్మబస్తీలో కుక్కలు, కోతుల బెడదను నివారించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బస్తీవాసులు పోచమ్మల పోచయ్య, ఎర్రగొల్ల మహేష్, పోచమ్మల మహేష్, పుట్టి సందీప్, పుట్టి శ్రీనివాస్, ఎర్రగొల్ల ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ వద్ద జెండావిష్కరణ



**ప్రజాపక్షం/రామాయంపేట:** అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వద్ద శనివారం చైర్మెన్ బాదె చంద్రం జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అనేక లబ్ది చేకూరుతుందని వివరించారు. డిసివో ఆదేశాల మేరకు సొసైటీ ఆవరణలో మొక్కలను నాటడం జరిగిందని చైర్మెన్ తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు సుదాకర్‌రెడ్డి , పోచమ్మల ఐలయ్య, సిబ్బంది శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, దుర్గారెడ్డిలు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం



**ప్రజాపక్షం/కొల్చారం:** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం రోజు చైర్మన్ నాగూర్ మనోహర్ ఆధ్వర్యంలో 103వ అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంఘ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. తదనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగూర్ మనోహర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై నెల మొదటి శనివారం సహకార సంఘాల లక్ష్యాల గురించి రైతుల్లో చైతన్యం కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటామని సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు రుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గ్రామ, మండల స్థాయిలో సంఘాల ఏర్పాటుతో వాటి పరిధిలోని బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాలాట అశోక్ గౌడ్, చింతల యాదగిరి, సీఈఓ కృష్ణ, పోతగల్ల బాలయ్య, చింతల బాలరాజ్, దోమకొండ సుదర్శన్, సిబ్బంది బిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## హెల్ప్ లైన్‌తో భాదిత కుటుంబాలకు సమాచారం

### డిఆర్ఓ పద్మజ రాణి

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ ద్వారా పటాన్ చెరు మండలం పాశమైలారం ప్రారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం బాదిత కుటుంబాలకు ఎప్పటి కప్పుడు సమాచారం అందిస్తున్నామని డీఆర్వోప ద్మజా రాణి తెలిపారు. ప్రమాద భాదితుల వివరాలు తెలుసుకునేందుకు శనివారం 39 వరకు ఫోన్ కాల్స్ వచ్చాయని వాటికి స్పందించి క్షతగాత్రుల వివరాలను సంబందితులకు అందించామని డీఆరోఓ తెలిపారు. హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 166 ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. బాదితుల కుటుంబ సభ్యులు ,ఇతరులు తక్షణ సమాచారం కోసం 08455276155 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శంకర్రావు అన్నారు.శనివారం మండల పరిధిలోని వీరాపూర గ్రామంలో స్థానిక ఎస్ఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ ఆండ్ డ్రైవ్,సైబర్ నేరాలు,గంజాయి వంటి మత్తు పదార్థాలు వాటి వలన కలిగే అనర్థాలు వంటి తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం నేరాలను నియంత్రించేందుకు గ్రామంలో కమ్యూనిటీ సీసీ కెమోరాల ఏర్పాటులో భాగంగా గ్రామస్తులు 8 సిసి కెమోరాలను ఏర్పాటు చేసుకున్నారు.కెమోరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తులందరిని ఎస్ఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పుట్టిన రోజు వేడుకలు సరికాదు

### పార్టీ శ్రేణులకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పటాన్ చెరు పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోరా ప్రమాదం ప్రతి ఒక్కరిని కలచి వేసిందని ,ఇలాంటి సందర్భంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం మంచిది కాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మీడియాకు చెప్పారు. ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత భాదాకరమన్నాడు. సంగారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లాలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడ కూడా బర్త్ డే జరపవద్దని పార్టీ శ్రేణులకు సన్నిహితులకు ఆయన సూచించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని వేడుకల వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఈ నెల 7 జగారెడ్డితో పాటు కూతురు జయారెడ్డి పుట్టిన రోజు ప్రతి ఏటా పార్టీ శ్రేణులు సన్నిహితులు సంగారెడ్డి ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే ముందుస్తుగా జగ్గారెడ్డి మీడియా ద్వారా సమాచారం పంపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అన్యూహ్యా స్పందన



**ప్రజాఫక్షం/ హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు డా. మహామూద్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం వరకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా 306 మందికి టెస్టు లు చేయగా అందులో 70 మంది అడ్మిషన్ ఆయ్యారని వారిని సోమవారం రోజు బస్సులో తీసుకువెల్లి వారికి అవసరమైన చికిత్స అందిస్తామని ఆయన సూచించారు. శనివారం నిర్వహించిన ఉచిత మోగా వైద్య శిభిరానికి అనూహ్య స్పందన వచ్చిందని మిగితా పేషంట్లకు వారికి కావాల్సిన టాబ్లెట్స్ ,సిరప్, చిన్న పిల్లలకు అవసరమైన మందులు అందచేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహమూద్ తో పాటు జనరల్ ఫిజిషియన్ ,ఆర్థోఫెడక్ కంటి వైద్యులు ఉన్నారు. కాగా సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేనందుకు మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ శ్రీకాంత్ రెడ్డి నగేష్‌గౌడ్ రంగా రెడ్డి బిక్షపతి లచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో నిరూపయోగంగా సమీకృత మార్కెట్..

### ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేని మహేష్




**–ప్రజాపక్షం/బెజ్జంకిఫ:** ఒడల కేంద్రంలో సమీకృత మార్కెట్ లక్షలు వెచ్చించి నిర్మాణం చేపడితే నిరూపయోగంగా మారిందని క్రయవిక్రమాలు వారసంత సమీకృత మార్కెట్లోనే నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సమీకృత మార్కెట్‌ను ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమీకృత మార్కెట్‌ను నిర్మించినా వార సంతాను రోడ్డుపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని రోడ్డుకి ఆరువైపుల దుకాణాలను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వేదన వ్యక్తం చేశారు.మాసం విక్రయదారులు మండల కేంద్రంలో తమ ఇష్టానుసారంగా డ్రైనేజీల వద్ద విక్రయిస్తున్నారని అలాంటప్పుడు సమీకృత మార్కెట్‌ను ఎందుకు నిర్మించినట్లని ప్రశ్నించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారసంతను మాంస విక్రయదారులను మార్కెట్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని లేని యోడల నిరూపయోగంగా ఉన్న సమీకృత మార్కెట్ పై స్థానిక అధికారులపై సంబంధిత జిల్లా అధికారులకు పిర్యాధు చేస్తామని ఏఐవైఎఫ్ పక్షనా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రావణ్,నాయకులు చరణ్,క్షనివాస్,నరేస్,తదితరులు పాల్గొన్నారు.

## ''మద్రాస్ ఐఐటితో ధూల్మిట్ట పాఠశాల భాగస్వామ్యం''

### ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల విధ్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోర్సులు ప్రారంభం

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నేడు ఉత్తమ ఫలితాలు సాధనలో ముందున్నాయి. ఇందుకు పోటితత్వంతో బోధించే ఉపాధ్యాయులు, అదే విధమైన చురుకుదనంతో ముందుకు సాగుతున్న విద్యార్థులు ఉండడంతో, ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలోని ధూల్మిట్ట మండల కేంద్రంలోని ప్రభత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వ పాఠశాలగా స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో బాగంగా మద్రాస్ ఐఐటిలో ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలాబరేట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మద్రాస్ ఐఐటి నుండి కన్ఫర్మేషన్ లెటర్ వచ్చిందని కర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వార పదవ తరగతిలోనే విద్యార్థులు వివిధ ఫౌండేషన్ కోర్సులు పూర్తి చేయవచ్చని తెలిపారు. డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ ఫౌండేషన్ వంటికోర్సులన్నీ రెండు నెలల కాల వ్యవధితో ఆన్లైలో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ కోర్సుల్లో బాగంగా మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్లు విద్యార్థులకు పాఠాలు బోధిస్తారని, ఇది విద్యార్థులకు ఓ చక్కని అవకాశం అన్నారు. కోర్స్ పూర్తయిన వారికి మద్రాస్ ఐఐటి నుండి సర్టిఫికెట్ వస్తుందని, ఈ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు భవిష్యత్తులో వివిధ కోర్సుల్లో చేరడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ స్కూల్ కనెక్ట్ కార్యక్రమంలో మొట్టమొదటి ప్రభుత్వ పాఠశాలగా ధూల్మిట్ట ఎంపిక కావడం చాల సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తెలిపారు. తెలంగాణ నుంచి 75



విద్యాసంస్థలు ఈ ఒప్పందం కుదుర్చుకుంటే అందులో చాలా వరకు ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలే ఉన్నాయని, మొట్టమెదటి ప్రభుత్వ పాఠశాల ధూల్మిట్ట పాఠశాలనే నని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఇది పాఠశాలకు విద్యార్థులకు ఓ చక్కని సువర్ణ అవకాశం అని విద్యార్థులు అందరూ దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కర్ణాకర్ రెడ్డి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడికి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పరామర్శ



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మానాల రవి తల్లి మానాల రాజవ్వ ఇటీవల మరణించగా శనివారం సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ భాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,నాయకులు సంగెం మధు,జేరిపోతుల జనార్ధన్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి..

### ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్




**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ఈ నెల 9న దేశవ్యప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాని ఏఐటీయూసి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు.శనివారం సిద్దిపేటలోని ఎడ్ల గురువారెడ్డి భవనంలో ఏఐటీయూసి జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పోరేట్ శక్తులకు పట్టం కడుతున్నారని అన్నారు.కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోర్టులను తీసుకొచ్చిందని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.గతంలో సుప్రిం కోర్టు సమాన పనికి సమాన వేతాన్ని చేలించాలని తీర్పు ఇచ్చినప్పటికిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని అన్నారు.నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై పెనే భారాన్ని మొపుతున్నారని మండిపడ్డారు.సమస్యల పరిష్కారామే ధ్యేయంగా ఈ నెల 9న దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెకు వివిధ రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం,తపసుపల్లి భిక్షపతి,భవన నిర్మాణ సంఘం అధ్యక్షకార్యదర్శులు బేకంటి సంపత్,శివలింగ,ఐలయ్య,ఆంజనేయులు, రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం రాష్ట్ర మహాసభను బహిష్కరిస్తున్నాం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లోని అన్నపూర్ణేశ్వరి గార్డెన్ (శ్రీ కన్వెన్షన్) లో నేడు ఆదివారం జరిగే మహేంద్ర (మేదరి) సంఘం రాష్ట్ర మహాసభ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తూ పూర్తిగా బహిస్కరిస్తున్నామని ఖిలా వరంగల్ మండలం మహేంద్ర (మేదరి) సంఘం అధ్యక్షులు అనుమనగండ్ల రాజశేఖరం, ప్రధాన కార్యదర్శి శేర్ల సురేష్ తెలిపారు. కరీమాబాద్ లోని చిన్నబ్రిడ్జి వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ, నేటి రాష్ట్ర మహా సభకు పట్టణ, ఖిలా వరంగల్ మండలం మేదరి సంఘం సభ్యులు ఎవరు హాజరు కావటం లేదని, వరంగల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కలిసి సంఘం లో లేనటువంటి సభ్యులను రాష్ట్ర కార్యవర్గం లో తీసుకుని పదవులను అమ్ముకున్నారని అన్నారు. వరంగల్ జిల్లా మహేంద్ర సంఘం ఒక భోగస్ సంఘమని ఇందుకు సభ్యులు ఎవరూ సమావేశం కు వెళ్ళవద్దని హెచ్చరించారు. నేటి రాష్ట్ర మహాసభ వద్ద పెద్ద ఎత్తున నిరసన తో పాటు ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కోశాధికారి తమ్మినేని రాజేష్, ప్రచార కార్యదర్శి శేర్ల సోమయ్య, సభ్యులు శేర్ల సాంబయ్య, దీకొండ రమేష్, దీకొండ రాజు, మస్న రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన శనివారం మండలం లోని రామాంజపూర్ శివారులోని చెంచుకాలనీ లో గల బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను ఆయన కలియతిరిగి పరిశీలించారు. అదే విదంగా మధ్యాహ్న సమయం లో గురుకుల పాఠశాల విద్యార్థుల తో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తేలేత్తకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం తో పాటు స్వచ్ఛమైన తాగు నీటి ని అందించాలని కోరారు. విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు గా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ ఐ విజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## నీలా క్రమంలో భద్రకాళి అమ్మవారు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశమహావిద్యలలోని కాళి క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత ఈమె యముని యొక్క సంహార శక్తి ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ఈ మాత ప్రసాదిస్తుంది. కాబట్టి ఈ మాతను నిత్యా అని శాస్త్రలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

## పన్నుల సేకరణతో సమకూరుతున్న ఆదాయం

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**ప్రజాపక్షం-జనగామ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణంలో అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే చేసి పన్నులు వసూలు చేయడంతో ఆదాయం సమకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. 202425 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్స్ ఉన్నాయని, వాటి డిమాండ్ 28.13లక్షల రూపాయలు కాగా ప్రతి షాపును సర్వే చేసి ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందన్నారు. దీనితో పాటు 202526 సంవత్సరంలో 2125 షాపులు అన్నింటికి కొలతలు విధించి 150 షాపులకు రీ మెజర్‌మెంట్స్ చేసి ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357 జారీ చేయడం జరిగిందన్నారు.పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న 65 గృహాలను గుర్తించి 28.43 లక్షలు తొలగించామన్నారు. భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కోరారు.

## కెయు స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

### ముఖ్య అతిథిగా హాజరు కానున్న గవర్నర్

### కేయూ విసి కే ప్రతాప్ రెడ్డి వెల్లడి



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** జూలై 7 వ తేదీ సోమవారం జరుగు కాకతీయ విశ్వవిద్యాలయ 23 వ స్నాతకోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తో కలిసి విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ ఈ స్నాతకోత్సవానికి విచేస్తారని, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డీ. శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని వీసీ వివరించారు. స్నాతకోత్సవం అకాడమిక్ సెనేట్ సమావేశంతో ప్రారంభమవుతుందని, అనంతరం గవర్నర్, ముఖ్య అతిధి, వీసీ, రిజిస్ట్రార్, పూర్వపు ఉపకులపతులు, కంట్రోలర్, డీన్స్, పాలకమండలి సభ్యులు మరియు సెనేట్ సభ్యులతో కలిసి గ్రూప్ ఫొటో తీసుకుంటారని చెప్పారు. ఆ తర్వాత సెనేట్ సభ్యుల ప్రొసేషన్ నిర్వహించబడుతుందని, వెంటనే బంగారు పతకాలు, పట్టాల పంపిణీ కార్యక్రమం ఆడిటోరియంలో జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1:15 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమం ముగియనుందన్నారు. ఈ వేడుకను అన్ని విభాగాల సహకారంతో విజయవంతంగా నిర్వహించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, కార్యక్రమ నిర్వహణ కొరకు ఒక స్టీరింగ్ కమిటీతో బాటు మొత్తం 10 సబ్ కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీలో కన్వీనర్, కో కన్వీనర్ లతో బాటు 10 మంది సభ్యులు ఉన్నారని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిపి వేసిన 2 కమిటీలు కష్టపడి స్నాతకోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని వీసీ అన్నారు.

## దళిత హక్కుల పోరాట అంబేద్కర్ నగర్ శాఖ కమిటీ ఎన్నిక

### దళిత హక్కుల పోరాట సమితి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అంబేద్కర్ నగర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగామందపల్లి శ్రీనివాస్ కార్యదర్శి వేల్పుల బాబు, దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ ల్లా అధ్యక్షులు సంఘీ ఏలేందర్ శనివారం రోజు వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం అంబేద్కర్ నగర్ శాఖ మహాసభ ఖిలా వరంగల్ మండలం అధ్యక్షులు జన్ను రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి మహాసభకు అధ్యక్షులుగా వేల్పుల బాబు వనపర్తి మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ గార్లు పాల్గొని 21 మందితో కమిటీ నిర్వహించి అంబేద్కర్ నగర్ శాఖ అధ్యక్షులుగా మందపల్లి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా వేల్పుల బాబు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాల్గొన్న వేల్పుల సువర్ణ సిపిఐ అంబేద్కర్ నగర్ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జాన్ పాల్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి రాచర్ల రాజేందర్ ఖిలా వరంగల్ మండలం ప్రధాన కార్యదర్శి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## స్కెలాప్ ప్రకారం పంట రుణాలు అందించాలి

### రైతు సంఘంనాయకులు గుండెబోయిన రవిగౌడ్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రైతులకు స్కెలాప్ ప్రకారం పంట రుణాలు అందించాలని రైతు సంఘం మండల నాయకులు గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. ములుగు మండలం జంగాలపల్లిలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ బాబును రైతు సంఘం ఆధ్వర్యంలో మొదటి సారిగా కలిసిన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కెలాప్ ప్రకారం రైతులకు రుణాలు అందించాలని, ఈ బ్యాంక్ పరిధిలో 7 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు ఈ బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుంటున్నారని అందరికి పట్టాలు లేనందున పహాణి నకల్ ద్వారా గతంలో ఇచ్చిన విదంగా రైతులందరికి పంట రుణాలు యధావిధిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, అల్లెం కృష్ణమూర్తి, ఈక శ్రీనివాస్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.
క్షణతో యువతకు ఉపాధి భవిష్యత్

## ములుగు జిల్లా అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, బూత్ నాయకులు శనివారం ఎస్పి శబరీష్‌ను కలిసి ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పార్టీ మీటింగ్‌లో అలాగే సోషల్ మడియా గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తున్నారని ఆధారాలతో సహా ఎస్పికి అందించినట్లు తెలిపారు. పైడాకుల అశోక్ చర్యల వలన రెచ్చగొట్ట మాటల వలన ములుగు జిల్లాలో శాంతి భద్రతల సమస్య తలెత్తే విధంగా ఉందని కాబట్టి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని శాంతి భద్రతలను కాపాడాలని కోరినట్లు తెలిపారు. ఈ మధ్య జరుగుతున్న వరుస సంఘటనలకు కుమ్మరి నాగేశ్వరరావు మరణ విషయాన్ని అలాగే ఆంధ్రజ్యోతి జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ ఉండాలు చేసిన దాడిని కొద్ది రోజుల క్రితం చలవారి గ్రామంలో చల్లా రమేష్ మృతికి గల కారణాలను ఎస్పి దృష్టికి కోకిల మహేష్ తీసుకెళ్ళారు. ఖచ్చితంగా శాంతి భద్రతలకు విఘాం కలిగించే వారు ఎవరైనా కూడా అందుపు చేస్తామని అవసరమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపినట్లు మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు బొమ్మినేని సురేష్ రెడ్డి, చిగురు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### వెంకటాపూర్ తహసీల్దారు గిరిబాబు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దారు గిరిబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన శనివారం మండలంలోని రామాంజపూర్ శివారులోని చెంచుకాలనీలో గల బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను ఆయన కలియతిరిగి పరిశీలించారు. వర్షాకాలంలో పిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని, అదేవిధంగా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్ళడం జరుగుతుందని అన్నారు. పౌష్టికాహారంతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. తహసీల్దారు వెంట ఆర్ఐ విజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## 31మంది మందుబాబులకు జైలు శిక్ష

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 31 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని, తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని, అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నెల 28 వ తేది శుక్రవారం వరకు ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 376 కేసులు నమోదు కాగా, ఇందులో 31 మందికి వాహనదారులకు జెలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 3లక్షల 83వేల రూపాయలు వాహనదారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 138 కేసులు నమోదు కాగా ఇందులో 10 మందికి జైలు శిక్ష పడగా, 96వేల ఎనిమిది వందల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారని, అరుగురికి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం ఒక లక్ష చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఇకనెన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపేవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఆడెపు మహేందర్‌కు జర్నలిస్టుల ఘన నివాళి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, పాత్రికేయులు అమర్, గోకారపుశ్యాం, సిరిమల్లె సదానందం,తోట తిరుమల్, సంపతి ప్రభాకర్, ఉసనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పిన్న శివకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

### కమిషనర్ ఆకుల వెంకటేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు.శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి మరియు సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్యంపై ఫిజికల్ ట్రైలర్ ఏరోబిక్ సెంటర్ శ్రీనివాస్ చేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పరిశుద్ధ సిబ్బంది ప్రతిరోజూ పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో కష్టపడుతున్నారని వారు దుమ్ము ధూళిలో మరియు వంగి బరువు లేపడం జరుగుతుందని నూనె వస్తువులు చిన్నపాటి ఎక్సర్సైజులు చేస్తూ వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు .ఈ సందర్భంగా కమిషనర్ గారు శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, టిపిఓ నరేష్, టి పి ఎస్ వినయ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,సిఎమ్‌డిఎ(కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ) , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున మినీ ట్యాంక్ బండ్ పై (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లతో కలిసి చెరువులోని ట్యాంక్ బండ్ పై గల చెత్తను ప్లాస్టిక్ కవర్లు మరియు వ్యర్థాలను తొలిగించడం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు పర్యాటకులు ట్యాంక్ బండ్ మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ బాటిల్స్, తిను బండరాలు,ట్యాంక్ బండ్ పై వేయకుండా అక్కడ ఏర్పాటు చేసినటువంటి డస్ట్ బిన్ లో వేయాలని, పూజ సామగ్రి చెరువులో వేయకుండా మెట్లపైన ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణంతోనే మానవ మనుగడ

### జమతీస్లామే హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**పర్యావరణంతోనే మానవ మనుగడ అని పెద్దపల్లి జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, పట్టణ అధ్యక్షులు ఎం ఎ. మోహిద్ అన్నారు. శనివారం రోజున స్థానిక ఫారెన్ మోడల్ స్కూల్లో పిల్లలచే మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమాతే ఇస్లామీ హింద్ సిఐఒ చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మట్టి లో చేతులు భారతదేశం తో హృదయాలు మిషన్ వృక్షారోపణ – 10 లక్షల మొక్కల కార్యక్రమంజూన్ 25 నుండి జూలై 25, 2025 వరకు చేపట్టిందని,ఈ క్రమంలో భాగంగా పెద్దపల్లి లోని ఫారాన్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ మైదానంలో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టి విద్యార్థులచే మొక్కలు నాటించామని, మొక్కల యొక్క శాస్త్రీయప్రాముఖ్యతను వివరించారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, నేల శోషన్ నివారించడంలో సహాయపడతాయని, జీవవైవిధ్యాన్ని కాపాడతాయని మరియు వాతావరణ మార్పులను నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లామీ హింద్ ఎమ్ఎ రౌఫ్ అజీజీ, షేక్ అహ్మద్, మహమ్మద్ బాషు, మహమ్మద్ జమీర్ ఉద్దీన్, మహమ్మద్ రఫీక్, మిర్జా ఇమ్రాన్ బేగ్ , అయ్యూబ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునిసిపల్ మాజీ కౌన్సిలర్ సబీర్ ఖాన్, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ లకు మొక్క లు అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రముఖ కంపెనీలు అయినటువంటి ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు.ఇందులో భాగంగా 200 మంది గాను 118 విద్యార్థులు ఏంపిక కావడం జరిగింది. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్, డైరెక్టర్ నవత లు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులను ఎంపిక చేయుట నిమిత్తం వచ్చినటువంటి కంపెనీలకి ప్రత్యేక కృతజ్ఞతలు,కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు పరిహారం వెంటనే ఇవ్వాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఆర్థికంగా నష్టపోయిన జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ తరుపున ఇవ్వాల్సిన నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదికాలంగా అనేక మంది జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలు జరిగి, అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలలో చికిత్స పొంది డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ తరపున నిధులు మంజూరు చేస్తుందని, కానీ మీడియా అకాడమీ కమిటీ సమావేశాలు లబ్ధిదారులను గుర్తించే విషయంలో జాప్యం చేస్తుందని అన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అదే విధంగా అనారోగ్య బారినపడిన అనేకమంది జర్నలిస్టులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కమిటీ సమావేశాలు నిర్వహించి పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులను గుర్తించి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావును కోరారు.కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ ,పెద్దపల్లి జిల్లా నాయకులు , శివ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటియుసి మడ్డి ఎల్లా గౌడ్, ఐఎన్టీయుసి సదానందం, సిఐటియు మెండె శ్రీనివాస్, టిబిజికెఎస్ వడ్డెపెల్లి శంకర్, ఐఎఫ్టీయు కట్ట విశ్వనాథం లు కోరారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన ద్వారా సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 న జేఏసీ ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇట్టి చట్టాలను రద్దు చేస్తూ 4 కోడు లుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా, కార్మిక సంఘాలు లేకుండా, వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని, అనేక పోరాటాల ద్వారా 44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని , వీటిని కాపాడుకోవడం కోసం ఈనెల 9 న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో, సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమ్మె సందర్భంగా యాజమాన్యం కు ఇచ్చిన సమ్మె నోటీసు లో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కొత్త గనులు కేటాయించాలని, సింగరేణి లో ప్రైవేటు కు ఇచ్చిన బొగ్గు బ్లాక్ లను కంపేనీకి ఇవ్వాలని, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, తదితర డిమాండ్ లపై సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు,టిబిజికేఎస్ నాయకులు మాదాసు రాంమూర్తి, ఏఐటియుసి నాయకులు ,జెఏసి సంఘాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు నుంచి మాజీ ఎమ్మెల్యే పేరు తొలగింపు

**ప్రజాపక్షం / వేములవాడ టౌన్:** ఓటర్ల జాబితా నుంచి వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ అధికారులు శనివారం నోటీసును రెండో బైపాస్ లో ఉన్న ఆయన నివాసానికి అతికించారు. రమేష్ బాబు భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పిచ్చిన విషయం తెలిసిందే. ఓటరు జాబితాలో పేరు తొలగింపుపై గతంలో నోటిసులను అధికారులు ఇచ్చారు. కానీ, రమేష్ బాబు వాటికి సమాధానం ఇవ్వకపోవడంతో వేములవాడ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ నెం.176లో ఓటుగా నమోదైన చెన్నమనేని రమేష్ పేరు తొలగించినట్లు అధికారికంగా ప్రకటించారు.దీనితో 1960 ఓటర్ల నమోదు నియమావళి ప్రకారం చెన్నమనేని రమేష్ పేరును అధికారికంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## విరసం సభ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రేపు జరగబోయే విరసం సంసభను జయప్రదం చేయాలని విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పిలుపునిచ్చారు.శనివారం రోజున సాయంత్రం స్థానిక పెద్దపెల్లి అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరమైన మాట్లాడుతూ విరసం ఆవిర్భావ దినం సందర్భంగా విరసం ఆధ్వర్యంలో హైదరాబాద్,బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం, 6 జూలై 2025 నఉదయం 10 గంటల నుండి సాయంత్రం 530గంటల వరకు సభ జరుగుతుందని,కాల్పుల విరమణ ఒప్పందాలు, విప్లవోద్యమా పంథా, మార్క్సిస్ట్ దృక్పథం మరియుతెలంగాణలో కాల్పుల విరమణ ఆవశ్యకత అనే అంశాలపై వక్తలు మాట్లాడుతారనివక్తలుగా జస్టిస్ చంద్రకుమార్,ప్రొ. రమా మేల్కోటే,ప్రొ. మాడభూషి శ్రీధర్,ప్రొ. హరగోపాల్,ప్రొ. కోదండరామ్,అరుణోదయ విమలక్క, కా. సాధినేని వెంకటేశ్వరరావు,కా. పోటు రంగారావు లు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు,రచయితలు, విద్యార్థి, కార్మిక, మేధావులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడికరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు బొంకూరి లక్ష్మణ్, నక్క సత్యనారాయణ,రెడ్డిరాజుల సంపత్,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు గుమ్మడి కొమరయ్య, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, కారెంగుల సరేందర్, బండి శంకర్, ఆవునూరి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు శిక్షణ

**ప్రజాపక్షం / చందుర్తి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్య మండలం లోని బిఎల్ఓ లకు శనివారం మండల కేంద్రం లోని రైతువేదిక భవనం లో రిసోర్స్ పర్సన్ శ్రీధర్ ఆధ్వర్యం లో శిక్షణ తరగతులు నిర్వహించారు.గ్రామాల్లోని నూతన ఓటర్ల నమోదు , పోలింగ్ బూత్ లు తదితర అంశాలపై అవగాహణ కల్పించి , వారి సందేహాలను నివృతి చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటి తహసిల్ధార్ శ్రీలత , ఆర్ ఐ లు , పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన దాతలు

**ప్రజా పక్షం/ వేములవాడ:** బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన రాజూరి లలితవ్వ (79) నిన్న రాత్రి మృతి చెందారు. భర్త, కొడుకు, కోడలు గతంలోనే మృతి చెందగా, లలితవ్వ తన అంగవైకల్యం గల మనుమడు, మనుమరాళ్లతో జీవనం సాగిస్తూ వచ్చారు. కడు నిరుపేద పరిస్థితుల్లో ఉన్న ఈ కుటుంబానికి దహన సంస్కారాలు నిర్వహించేందుకు కూడా ఆర్థికంగా చేతకానివస్థలో, మానవత్వాన్ని చాటుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా పలువురు దాతలు ముందుకొచ్చారు. సహాయానికి సంబంధించిన సమాచారం కొన్ని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేయగా, 12 గంటల వ్యవధిలోనే దాతలు స్పందించి మొత్తం రూ.21,000 విరాళాలుగా అందించారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ తరపున లలితవ్వ మనుమడు రాజూరి రాజశేఖర్‌కు శనివారం అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, ఇలా అవసరమైన సమయంలో స్పందించి, మానవత్వంతో ముందుకు వచ్చిన ప్రతి దాతకు మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.